

## మెదక్ కాంగ్రెస్ ధర్నాకు భారీగా తరలిన నేతలు, కార్యకర్తలు


2

రామాయంపేట, జూలై (22 సిరి న్యూస్) మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిరసన కార్యక్రమానికి రామాయంపేట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
జూలై-23-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 194
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4




# గుల్షన్ క్లబ్‌లో చట్టవిరుద్ధంగా సభ్యత్వాలు!




సుభాష్ మరణం తర్వాత ఇచ్చిన మెంబర్‌షిప్‌లు చెల్లవు

- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- 2015 ఎన్నికల్లో గూడూరి ఆంజనేయులుపై 32 ఓట్లతో గెలిచిన నాటి సెక్రటరీ సుభాష్
- 2016 డిసెంబర్ 19న సుభాష్ మృతి..
- ఆ తర్వాత ఇన్‌ఛార్జ్ మొగులయ్య ఇచ్చిన 14 సభ్యత్వాలు రద్దు
- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- సుభాష్ హయాం వరకు ఉన్న సభ్యులనే ప్రామాణికంగా గుర్తించాలని జనరల్ బాడీ నిర్ణయం
- కుల్షనాబాద్ నుండి గుల్షన్ క్లబ్‌గా అవతరణ
- నాడు చర్చి నిర్మాణం వేళ బస కోసం ఏర్పాటు

3

మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌లో అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా బయటపడుతోంది. ఒకవైపు అక్రమ నిర్మాణాలు, అద్దెల ఎగవేతపై దుమారం రేగుతుండగా.. మరోవైపు క్లబ్‌లో అక్రమంగా కేటాయించిన సభ్యత్వాల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నియమావళికి విరుద్ధంగా ఇన్‌ఛార్జ్‌ల హయాంలో ఇచ్చిన నకిలీ సభ్యత్వాలు చెల్లవంటూ.. బైలా నియమాల ఆధారంగా క్లబ్ ప్రాథమిక సభ్యులు సంచలన తీర్మానం చేశారు. ఈ నెల 19న జరిగిన అత్యవసర జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకమై, అక్రమ మెంబర్‌షిప్‌లను రద్దు చేస్తూ సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఆమోదించారు.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్)

# అమీన్పూర్ అభివృద్ధిపై ప్రత్యేక మార్క్!

**రాష్ట్ర కార్మిక'గనుల శాఖ మంత్రి 'గడ్డం వివేక్ వెంకటస్వామి అమీన్పూర్ లో పర్యటన**

- మాటలతో కాలయాపన లేదు!
- చేతల్లోనే అభివృద్ధి రూ.16.53 కోట్ల పనులకు శంకుస్థాపనతో మంత్రి వివేక్ గర్జన!
- నాణ్యత తగ్గిన గడువు దాటిన ఊరుకోం!
- ప్రజా అవసరాలే ప్రాధాన్యం!
- ప్రాంత రూపు రేఖలు మారేలా బృహత్తర ప్రణాళిక!
- మాటల ప్రభుత్వం కాదు' పనుల ప్రభుత్వం!



2

అమీన్పూర్ జులై 22 సిరి న్యూస్: అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ 47 పరిధిలో భారీ నిధుల వెల్లువ రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అభి వృద్ధి పనులకు బుధవారం కార్మిక ఉపా ధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లా డుతూ అమీన్పూర్ ప్రాంతాన్ని అ న్ని రంగాల్లోనూ ముం దంజలో ఉంచి మో డల్ జిహెచ్ఎంసి గా తీర్చిదిద్దడమే ప్రభు త్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## వీధి కుక్కల బెడద నివారణ కోసం మున్సిపల్ చర్యలు

వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా



2



# మెదక్ కాంగ్రెస్ ధర్నాకు భారీగా తరలిన నేతలు, కార్యకర్తలు

**రామాయంపేట, జూలై (22 సిరి న్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిరసన కార్యక్రమానికి రామాయంపేట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ, విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా నిరసించారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు గుప్తా, దేవుని రంజిత్, పుట్టి సందీప్, రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, రామాయంపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు. మానే గళ్ళ రామ కృష్ణయ్య , కో ఆప్షన్ సభ్యుడు దేమే యాదగిరి, రామాయంపేట మండల పార్టీ నాయకులు వెంకు గారి శ్రీధర్ రెడ్డి, చింతల యాదగిరి, చింతల స్వామి ,సుందర్ సింగ్, బైరం కుమార్, డాకి స్వామి, కంభంపాటి విప్లవం కుమార్, బైరం శంకర్, చిలుక విరాట్, అబ్బాస్, అక్కల నరేందర్, సుధీర్ గౌడ్, నాగేందర్, మద్దూరి గణేష్, సోహెల్, నితిన్ గౌడ్ తదితరులు ఉన్నారు.






# వీధి కుక్కల బెడద నివారణ కోసం మున్సిపల్ చర్యలు

## వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా

రామాయంపేట, జూలై 22 (సిరి న్యూస్) రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించేందుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించారు. ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి, ఆరవ వార్డు లో వీధి కుక్కలు స్వైర విహారం చేసి 11 మందిపై దాడి చేసిన ఘటన నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, పాలకవర్గం సభ్యులు సత్వరం స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించారు. ప్రత్యేక నిపుణుల బృందాన్ని రప్పించి బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కలను పట్టుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. తొలి విడతలో సుమారు 20 వీధి కుక్కలను బంధించి మెదక్‌లోని కుటుంబ నియంత్రణ (Animal Birth Control) కేంద్రానికి తరలించారు. అక్కడ వాటికి శస్త్రచికిత్సలు, అవసరమైన వైద్య చికిత్సలు నిర్వహించిన అనంతరం నిబంధనల ప్రకారం తిరిగి వదిలే ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. వీధి కుక్కల బెడద తగ్గించే దిశగా మున్సిపాలిటీ తీసుకున్న ఈ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని వారు కోరుతున్నారు. చైర్మన్ గజవాడ నాగరాజు గుప్తా సత్వర స్పందన పై ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.







- మాటలతో కాలయాపన లేదు!
- చేతల్లోనే అభివృద్ధి రూ. 16.53 కోట్ల పనులకు శంకుస్థాపనతో మంత్రి వివేక్ గర్జన!
- నాణ్యత తగ్గిన గడువు దాటిన ఊరుకోం!
- ప్రజా అవసరాలే ప్రాధాన్యం!
- ప్రాంత రూపు రేఖలు మారేలా బృహత్తర ప్రణాళిక!
- మాటల ప్రభుత్వం కాదు 'పనుల ప్రభుత్వం!

# అమీన్పూర్ అభివృద్ధిపై ప్రత్యేక మార్క్!

## రాష్ట్ర కార్మిక'గనుల శాఖ మంత్రి 'గడ్డం వివేక్ వెంకటస్వామి అమీన్పూర్ లో పర్యటన

అమీన్పూర్ జులై 22 సిరి న్యూస్ : అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ 47 పరిధిలో భారీ నిధుల వెల్లువ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.16.53 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు బుధవారం కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, నియోజక వర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లా డుతూ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి లోని ప్రధానంగా రోడ్లు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, ఆధునిక మురుగనీటి డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి ప్రాజెక్టులు మరియు కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను వేచ్చించున్నారు, అని తెలిపారు. అమీన్పూర్ ఆదర్శంగా మారాలి వేగం గా విస్తరిస్తున్న అమీన్పూర్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచి మోడల్ జిహెచ్ఎంసి గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నాణ్యతే ప్రమాణికం పనుల నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకూడదని నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ నాణ్యత ప్రమాణాల ప్రకారం పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆయన హెచ్చరించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం సుదీర్ఘ కాలంగా అమీన్పూర్ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ రహదారుల సమస్యలకు ఈ పనులతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఏసీపి ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.




# గుల్షన్ క్లబ్‌లో చట్టవిరుద్ధంగా సభ్యత్వాలు!

- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- 2015 ఎన్నికల్లో గూడూరి ఆంజనేయులుపై 32 ఓట్లతో గెలిచిన నాటి సెక్రటరీ సుభాష్
- 2016 డిసెంబర్ 19న సుభాష్ మృతి..
- ఆ తర్వాత ఇన్‌ఛార్జ్ మొగులయ్య ఇచ్చిన 14 సభ్యత్వాలు రద్దు
- ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తికి కొత్త సభ్యత్వాలు ఇచ్చే అధికారం లేదంటున్న బైలా
- సుభాష్ హయాం వరకు ఉన్న సభ్యులనే ప్రామాణికంగా గుర్తించాలని జనరల్ బాడీ నిర్ణయం
- కుల్షనాబాద్ నుండి గుల్షన్ క్లబ్‌గా అవతరణ
- నాడు చర్చి నిర్మాణం వేళ బస కోసం ఏర్పాటు

## సుభాష్ మరణం తర్వాత ఇచ్చిన మెంబర్‌షిప్‌లు చెల్లవు

(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):
మెదక్ జిల్లా కేంద్రంలోని అత్యంత పురాతన, చారిత్రాత్మక గుల్షన్ క్లబ్‌లో అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా బయటపడుతోంది. ఒకవైపు అక్రమ నిర్మాణాలు, అద్దెల ఎగవేతపై దుమారం రేగుతుండగా.. మరోవైపు క్లబ్‌లో అక్రమంగా కేటాయించిన సభ్యత్వాల వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నియమావళికి విరుద్ధంగా ఇన్‌ఛార్జ్‌ల హయాంలో ఇచ్చిన నకిలీ సభ్యత్వాలు చెల్లవంటూ.. బైలా నియమాల ఆధారంగా క్లబ్ ప్రాథమిక సభ్యులు సంచలన తీర్మానం చేశారు. ఈ నెల 19న జరిగిన అత్యవసర జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకమై, అక్రమ మెంబర్‌షిప్‌లను రద్దు చేస్తూ సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఆమోదించారు.

### సుభాష్ మరణం తర్వాత ఇచ్చిన మెంబర్‌షిప్‌లు చెల్లవు..

గుల్షన్ క్లబ్‌కు 2015 సంవత్సరంలో అత్యంత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో సుభాష్, గూడూరి ఆంజనేయులు మధ్య తీవ్రమైన పోటీ నెలకొనగా.. సుభాష్ 32 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి క్లబ్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకోబడ్డారు. అయితే దురదృష్టవశాత్తు ఎన్నుకోబడిన సెక్రటరీ సుభాష్ 2016 డిసెంబర్ 19వ తేదీన అకస్మాత్తుగా మరణించారు. ఆయన మరణానంతరం అప్పటివరకు జాయింట్ సెక్రటరీగా ఉండి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన మొగులయ్య, నిబంధనలకు విరుద్ధంగా 14 మందికి కొత్తగా క్లబ్ మెంబర్‌షిప్ లతో మిగతా సభ్యత్వాలు కూడా బైలా ప్రకారం చెల్లవు. ఓటింగ్ ద్వారా ఎన్నుకోబడిన సెక్రటరీగా సుభాష్ జీవించి ఉన్నంత వరకు ఇచ్చిన సభ్యత్వాలను మాత్రమే అసలైనవిగా పరిగణనలోకి తీసుకుంటామని, ఆయన చనిపోయిన తర్వాత ఇచ్చిన 14 సభ్యత్వాలన్నీ చట్ట విరుద్ధమని, అవి చెల్లవని ప్రాథమిక సభ్యులు స్పష్టం చేశారు. కాగా, బైలా ప్రకారం సెక్రటరీ ఆర్డీవో అనుమతి పొందాకే సభ్యత్వాలు ఇవ్వాలి.. కానీ అలా ఇక్కడ అలా జరగలేదు.

### అసలు సభ్యత్వం ఎవరికి ఇవ్వాలి?

గుల్షన్ క్లబ్ బైలా ప్రకారం అసలు సభ్యత్వం ఎవరికి కేటాయించాలనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. రోజంతా విధులు నిర్వహించి అలసిపోయే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు సాయంత్రం వేళల్లో కాసేపు సేదతీరి, మానసిక ఉపశమనం పొందడానికి, క్రీడలు ఆడుకోవడానికి ఈ క్లబ్ వేదికగా ఏర్పాటు చేశారు. క్లబ్‌లో మేధస్సుకు పదును పెట్టే 13 కార్డ్స్ ఆటను 'మైండ్ గేమ్'గా భావించి ఆడుకోవడానికి అనుమతించారు. అయితే మూడక్షరాల పత్తాలాట పూర్తిగా జూదం కిందికి వస్తుందని, క్లబ్ నిబంధనల ప్రకారం అటువంటి జూద క్రీడలను క్లబ్ ఆవరణలో పూర్తిగా నిషేధించినట్లు సభ్యులు వెల్లడించారు. కాగా, ఎలాంటి అర్హత లేని వ్యక్తులకు, ప్రైవేట్ వారికి కూడా సభ్యత్వాలు ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది.

### కుల్షనాబాద్ నుండి గుల్షన్ క్లబ్ వరకు

ఈ క్లబ్ ఏర్పాటు వెనుక ఎంతో ఘనమైన చారిత్రాత్మక నేపథ్యం ఉంది. గతంలో మెదక్ పట్టణంలో ఆసియాలోనే అతిపెద్దదైన చారిత్రాత్మక కేథడ్రల్ చర్చి నిర్మాణం జరుగుతున్న సమయంలో.. మెదక్‌కు వచ్చే



విదేశీ, స్వదేశీ ప్రతినిధులు, అధికారులు బస చేయడం కోసం ఈ ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. నాటి కాలంలో మెదక్ జిల్లా ప్రాంతాన్ని 'కుల్షనాబాద్' అని పిలిచేవారు. ఆ చారిత్రాత్మక పేరు మీదుగానే దీనికి 'గుల్షన్ క్లబ్' అని నామకరణం చేయడం జరిగింది. అంతటి ఉజ్వలమైన చరిత్ర కలిగిన క్లబ్‌ను కొందరు స్వార్థపరులు అక్రమ సభ్యత్వాలు, అవినీతి నిర్ణయాలతో భ్రష్టు పట్టిస్తున్నారని.. ఇప్పటికైనా ఆర్డీవో జోక్యం చేసుకుని సుభాష్ కాలం నాటి అసలైన సభ్యులతో మాత్రమే పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని సభ్యులు కోరుతున్నారు.